శ్రీరస్తు

శ్రీ విశ్వనాథాష్టకమ్

- భావార్థముతో -

శుభమస్తు



అవిఘ్నమస్తు

సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్,3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/

శ్రీ విశ్వనాథాష్టకమ్

01. గంగా తరంగ రమణీయ జటా కలాపం
గౌరీ నిరంతర విభూషిత వామ భాగం।
నారాయణ ప్రియమనంగ మదాపహారం
వారాణసీ పురపతిం భజ విశ్వనాథమ్॥

గంగానదీ అలలను తన జటాజూటంలో అందంగా కలిగినవాడు, ఎల్లప్పుడూ తన ఎడమవైపు పార్వతీదేవితో శోభించేవాడు, శ్రీహరికి ప్రియమైనవాడు, మన్మథుని గర్వమణచినవాడు, వారణాసి పురంలో వెలసిన విశ్వనాథుని భజన చేద్దాము.

02. వాచామగోచరమనేక గుణ స్వరూపం
వాగీశ విష్ణు సుర సేవిత పాద పీఠం।
వామేన విగ్రహ వరేన కలత్రవంతం
వారాణసీ పురపతిం భజ విశ్వనాథమ్॥

వర్ణనకు అందని అనేక గుణాలు కలిగిన స్వరూపంతో ఉన్నవాడు, బ్రహ్మ, విష్ణు మరియు ఇతర దేవతలచే సేవించబడు పాదములు గలవాడు, తన ఎడమవైపు శుభములు కల్గించు పార్వతిని కలిగి ఉన్నవాడు, వారణాసి పురంలో వెలసిన విశ్వనాథుని భజన చేద్దాము.

03. భూతాదిపం భుజగ భూషణ భూషితాంగం
వ్యాఘ్రాంజినాం బరధరం, జటిలం, త్రినేత్రం।
పాశాంకుశాభయ వరప్రద శూలపాణిం
వారాణసీ పురపతిం భజ విశ్వనాథమ్॥

సమస్త భూతములకు అధిపతియైనవాడు, సర్పములను ఆభరణంగా కలిగినవాడు, పులిచర్మం వస్త్రంగా ధరించిన జడలు కట్టిన కేశములు కలిగినవాడు, త్రాడు, అంకుశము, త్రిశూలము ధరించి, అభయము, వరములను ప్రసాదించే, వారణాసి పురంలో వెలసిన విశ్వనాథుని భజన చేద్దాము.

04. సీతాంశు శోభిత కిరీట విరాజమానం
బాలేక్షణాతల విశోషిత పంచబాణం।
నాగాధిపా రచిత బాసుర కర్ణ పూరం
వారాణసీ పురపతిం భజ విశ్వనాథమ్॥

చల్లదనాన్ని ఇచ్చే చంద్రుని కిరీటముగ కలిగివున్నవాడు, తన ఉగ్రనేత్రముతో మన్మథుని దగ్ధము చేసినవాడు, నాగేంద్రుని కర్ణములకు అలంకారముగా ధరించినవాడు, వారణాసి పురంలో వెలసిన విశ్వనాథుని భజన చేద్దాము.

05. పంచాననం దురిత మత్త మతంగజానాం
నాగాంతకం ధనుజ పుంగవ పన్నా గానాం।
దావానలం మరణ శోక జరాటవీనాం
వారాణసీ పురపతిం భజ విశ్వనాథమ్॥

మదించిన ఏనుగుల పాలిటి సింహంలా ఉన్నవాడు, అసురుల పాలిటి గరుత్మంతుని వలె ఉన్నవాడు, మరణాన్ని, శోకాన్ని, వృద్ధాప్యాన్ని నాశనం చేసి అగ్నిలా ఉన్నవాడు, వారణాసి పురంలో వెలసిన విశ్వనాథుని భజన చేద్దాము.

06. తేజోమయం సగుణ నిర్గుణమద్వితీయం
ఆనంద కందమపరాజిత మప్రమేయం।

నాగాత్మకం సకల నిష్కళమాత్మ రూపం
వారాణసీ పురపతిం భజ విశ్వనాథమ్॥

తేజస్సు, సుగుణములు కలిగనవాడు, గుణములు లేనివాడు, వేరెవరూ సాటిలేనివాడు, ఆనందకారకుడు, ఓటమి ఎరుగని, తర్కానికి అందని, సర్వములకు ఆత్మయై అన్ని శుద్ధ స్వరూపములు తానేయై, ఆత్మస్వరూపుడై, వారణాసి పురంలో వెలసిన విశ్వనాథుని భజన చేద్దాము.

07. ఆశాం విహాయ పరిహృత్య పరశ్య నిందాం
ఉపే రథిం చ సునివార్య మనస్సమాధౌ।
ఆధాయ హృత్ కమల మధ్య గంతం పరేశం
వారాణసీ పురపతిం భజ విశ్వనాథమ్॥

ఏ కోరికలు లేనివాడు, దోషములు ఎంచని, నింద చేయని, పాపములకు దూరముగా ఉండి సమాధి స్థితిలో ఉన్న, హృదయకమలము మధ్యలో నివసించియున్నవాడు, వారణాసి పురంలో వెలసిన విశ్వనాథుని భజన చేద్దాము.

08. రాగాధి దోష రహితం స్వజనానురాగం
వైరాగ్య శాంతి నిలయం గిరిజా సహాయం।
మాధుర్య ధైర్య సుభగం గరళాభిరామం
వారాణసీ పురపతిం భజ విశ్వనాథమ్॥

రాగద్వేషాది దోషములు ఎరుగనివాడు, తన భక్తులను ప్రేమతో చూచుచూ, వైరాగ్యము, శాంతికి నిలయమై, హిమవంతుని పుత్రిక సహాయం పొందుచూ, మాధుర్యము, ధైర్యము కలిగి విషాన్ని ధరించి, వారణాసి పురంలో వెలసిన విశ్వనాథుని భజన చేద్దాము.

09. వారణసీ పుర పతే స్థవనం శివస్య
వ్యాఖ్యాతమ్ అష్టకమిదం పఠతే మనుష్య।
విద్యాం శ్రియం విపుల సౌఖ్యమనంత కీర్తిం
సంప్రాప్య దేవ నిలయే లభతే చ మోక్షమ్॥

వారణాసిపురంలో వెలసిన ఆ విశ్వనాథుని అష్టకాన్ని పఠనం చేసే మనుష్యులకు దేహమున్నప్పుడు – విద్య, మంచి ఎనలేని సుఖం, అనంతమైన కీర్తి, – అటు తరువాత మోక్షము లభించును.

10. విశ్వనాథాష్టకమిదం పుణ్యం యః పఠేః శివ సన్నిధౌ।
శివలోకమవాప్నోతి, శివేనసహ మోదతే॥

ఈ విశ్వనాథ అష్టకం శివుని సన్నిధిలో చదివిన వారికి శివలోకము, ఆ పరమశివుని అనుగ్రహము లభించును.

– – ఇతి శ్రీ విశ్వనాథాష్టకమ్ సంపూర్ణమ్ – –

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

Kiron Type Institute



(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి.-944 044 9650, 994 994 1430)